# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 213 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 23 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-


# టీడీపీ మూడో జాబితాలో.. సీనియర్లు గల్లంతు

- టీడీపీ మూడో జాబితా విడుదల
- ఆచితూచి ఎంపిక చేసిన చంద్రబాబు
- దేవినేని, కళా, గంటా, బండారుకు నో చాన్స్
- 13 లోక్‌సభ, 11 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులు ప్రకటన
- టిక్కెట్ దక్కని లీడర్లలో ఆందోళన



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లోక్‌సభ, అసెంబ్లీకి చెందిన అభ్యర్థుల మూడో జాబితాని శుక్రవారం ఉదయం రిలీజ్ చేసింది. జనసేన, బీజేపీతో పొత్తు నేపథ్యంలో తాము గెలవాల్సిన సీట్లల్లో అభ్యర్థుల ఎంపికలో పార్టీ అధినేత చంద్రబాబు ఆచీతూచీ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకూ రెండు జాబితాలను అధిష్టానం విడుదల చేయగా, నిన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో చర్చల అనంతరం మూడో జాబితాను శుక్రవారం బాబు విడుదల చేశారు. ఈ జాబితాలో 13 మందితో లోక్‌సభ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. మరో నాలుగు స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక పెండింగ్‌లో పెట్టారు. అలాగే.. 11 అసెంబ్లీ స్థానాలను కూడా చంద్రబాబు ఈ జాబితాలో వెల్లడించారు. దీంతో ఎన్నికల బరిలో నిలబడే టీడీపీ అభ్యర్థుల సంఖ్య 137 కు చేరింది. కనీసం ఈ జాబితాలో సీట్ల పైన ఆశలు పెట్టుకున్న సీనియర్

వివరాలు 2లో..



# ఏపీ ఎన్నికలపై జనసేన స్పెషల్ ఫోకస్..

**త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్న పవన్ కల్యాణ్..!**



ఆంధ్రప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కూటమి పార్టీలు ముందుకెళ్తున్నాయి. అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకుండా కసరత్తులు చేస్తున్నాయి. ప్రధానంగా..జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారం, కూటమి క్యాండేట్ల గెలుపుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. అందుకు తగ్గట్లే.. అసంతృప్తులను బుజ్జగించే బాధ్యతలు కీలక నేతలకు అప్పగించారు. జనసేనలో టిక్కెట్ వివాదాలు, అభ్యర్థుల మధ్య విభేదాలను పరిష్కరించే పనిని నాదెండ్ల మనోహర్‌కు.. జనసేన- టీడీపీ అభ్యర్థుల మధ్య విభేదాల పరిష్కార బాధ్యతలు నాగబాబుకు కేటాయించారు. ఆ మేరకు.. పవన్ ఆదేశాలతో.. ఇరువురు నేతలు రంగంలోకి దిగారు. జనసేన సీటు ఆశించి.. పొత్తులో టీడీపీకి వెళ్లిన చోట.. అసంతృప్త నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిచి వారితో మాట్లాడుతున్నారు నాగబాబు.

వివరాలు 2లో..

# ప్రజలను మోసం చేశారు.. ఇది వాస్తవం కాదా? ..షర్మిల




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం జగన్ ఏపీ కి ప్రత్యేక హోదా అనేది లేకుండా చేశారని.. బీజేపీకి ఊడిగం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. కడప బరిలో పోటీ విషయంపై తమ పార్టీ నేతలతో చర్చించేందుకు గురువారం విజయవాడకు వచ్చారు. కడప కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను ముఖాముఖి తెలుసుకున్నారు. ఆంధ్రరత్న భవన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, వైసీపీ, బీజేపీ, టీడీపీని తూర్పారబట్టారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పిన జగన్ చివరకు బీజేపీకి మోకరిల్లారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదా కోసం నిజమైన ఉద్యమం చేశాయన్నారు. విభజన జరిగి పదేళ్లు గడిచినా ఏపీకి రాజధాని లేదంటే సిగ్గుచేటు కాదా? అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విషయంలో జగనన్న ప్రజలను మోసం చేసింది వాస్తవం కాదా? అని షర్మిల ప్రశ్నించారు. బీజేపీ చేసిన మోసాలను ప్రజలు కూడా గమనించాలన్నారు. వాళ్లకు కొమ్ము కాస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

**అంబానీ, అదానీలకే దేశ సంపద ధారాదత్తం**

'బొట్టు బొట్టు కలిస్తేనే మహా సముద్రమని%ా% అడుగు అడుగు కలిస్తేనే ఉద్యమం. ఇండియా కూటమి కార్యాచరణ లో కాంగ్రెస్

వివరాలు 2లో..

# సాగర తీరంలో కంటైనర్ ప్రకంపనలు..

## రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు

**విశాఖపట్నం విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖ చేరిన కంటైనర్ తీరంలో ప్రకంపనలు రేపుతోంది. ఏకంగా సీబీఐ అధికారులు రంగంలోకి దిగారు. 140 శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇదంతా అలా ఉంటే కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపించేందుకు తాము సిద్ధమంటోంది సంధ్య ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ. విశాఖ సాగరతీరంలో పట్టుబడిన 25 వేల కేజీల డ్రగ్స్ కంటైనర్ కేసులో సీబీఐ న్యాయమూర్తి సమక్షంలో నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తం 140 శాంపిల్స్ సేకరించి అందులో ఓపియం, హెరాయిన్, కొకైన్ నిర్ధారించేందుకు %ూ, దీ, జు% పరీక్షలు నిర్వహిస్తున్నారు. సీబీఐ, కస్టమ్స్, నార్కోటిక్ విభాగాలతో పాటు సంధ్యా ఆక్వా కంపెనీ ప్రతినిధుల సమక్షంలో టెస్టులు చేస్తున్నారు. అందులో వచ్చిన రిపోర్ట్ తర్వాత చర్యలు ఉంటాయంటోంది సీబీఐ. ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెన్షన్ పరీక్షలు నిర్వహించిన సీబీఐ అధికారులు కొకైన్, హెరాయిన్ సహా 100 మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అయితే కంటైనర్‌లో ఉన్నది డ్రగ్స్ స్టాక్ కాదంటోంది సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ యాజమాన్యం.



అసలు ఈ వివాదం ఏంటి? ఏం జరిగిందనే డీటేల్స్‌లోకి వెళ్తే.. బ్రెజిల్ నుంచి సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు వచ్చిన కంటైనర్ విశాఖ తీరానికి చేరింది. అందులో 25 వేల కిలోల డ్రగ్స్ ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో సీబీఐ రంగంలోకి దిగింది. ఆపరేషన్ గరుడ పేరుతో సీబీఐ అండ్ కస్టమ్స్ అధికారులు అందులో ఉన్న మొత్తాన్ని

వివరాలు 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..

# కేజ్రీవాల్‌కు ఆరు రోజుల కస్టడీకి అనుమతి

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన సీఎం కేజ్రీవాల్ ఈడీ కస్టడీపై రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఈడీ తరపు న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు.. కేజ్రీవాల్‌ను 6 రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతించింది. మళ్లీ ఈ నెల 28న తిరిగి కోర్టులో అప్పగించాలని ఆదేశించింది.? కాగా, లిక్కర్ స్కాం కేసులో గత రాత్రి ఈడీ తనను అరెస్టు చేసిన కేసులో బెయిల్ కోరుతూ.. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు నుంచి ఆయన ఉపసంహరించుకున్నారు. ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు ఢిల్లీ సీఎం సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. అయితే, ఇదే కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించిన కొన్ని గంటల తరువాత ఈ పరిణామం చోటుచేసుకుంది. ఆమెకు బెయిల్ నిరాకరించిన సుప్రీంకోర్టు, ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని కవితను కోరింది.







వివరాలు 2లో..

# ఇస్రో పునర్వినియోగ రాకెట్ 'పుష్పక్' ప్రయోగం విజయవంతం

- కర్ణాటకలోని చిత్రదుర్గలోగల ఏయిరోనాటికల్ టెస్టింగ్ రేంజ్‌లో ప్రయోగం
- ప్రయోగ ప్రమాణాలకు అనుగుణంగా రన్‌వేపై ల్యాండింగ్
- రాకెట్ వ్యర్థాల నిర్వహణ, సుస్థిర అంతరిక్ష యానం అభివృద్ధి లక్ష్యంగా ఇస్రో ప్రయోగాలు

## నగరి ఎమ్మెల్యేగా జనసేన నుంచి

# స్వీటీ పోటీ

# టెన్షన్‌లో రోజా..!



**నగరి విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రస్తుత కాలంలో సినీ ఇండస్ట్రీలో కొనసాగే వారు పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. అలా ఇప్పటికే అనేకమంది ఎంట్రీ ఇచ్చి మంచి పేరును సైతం సంపాదించుకున్నారు. ఇక తాజాగా ఇదే రీతిలో అనుష్క శెట్టి కూడా వెళ్తుంది. కొన్ని దశాబ్దాల కాలం నుంచి ఇండస్ట్రీలో రాణిస్తూ తనదైన ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ ఇటీవల మిస్ శెట్టి మిస్టర్ పోలీ శెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతానికి అయితే స్వీటీ తెలుగులో ఎటువంటి సినిమా చేయడం లేదు. అయినప్పటికీ ఈమె పాపులారిటీ మాత్రం తగ్గడం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన అభిమానులతో టచ్ లో ఉంటున్న ఈ ముద్దుగుమ్మ పై ఇప్పటికే అనేక రూమర్స్ వినిపిస్తున్న సంగతి తెలిసిందే. కొంతకాలం నాగార్జునతో ఈమెకి రిలేషన్ ఉందని పుకార్లు జరగగా అనంతరం ప్రభాస్ కి అనుష్కకి పెళ్లి అంటూ అనేక రూమర్స్ వచ్చాయి. ఇక నాగార్జున రూమర్స్ పై స్వీటీ స్పందించకపోయినా ప్రభాస్ మరియు అనుష్క పై వచ్చిన రూమర్స్ పై స్పందించింది. తనకి ప్రభాస్కి మధ్య ఫ్రెండ్షిప్ తప్పితే ఏమీ లేదని వెల్లడించింది

వివరాలు 2లో..

# ప్రజలను మోసం చేశారు..
## ఇది వాస్తవం కాదా? ..షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

అడుగులు వేస్తోంది. బీజేపీతో కలిసి పని చేస్తున్న అన్ని పార్టీలను ఈ వేదికలో వ్యతిరేకిస్తున్నాం. బీజేపీ పదేళ్ళ పాలనలో అరాచకాలు చేసింది.. భరోసా లేకుండా పోయింది. అదానీ, అంబానీలకు మాత్రం భారతదేశ సంపదను బీజేపీ దోచి పెట్టింది. మన రాష్ట్రంలోనే గంగవరం పోర్టును కట్టబెట్టారు. గంగవరం పోర్టు ప్రభుత్వానికి వచ్చేలా వైఎస్ ఆర్ అగ్రిమెంట్ చేశారు. కానీ జగనన్న మాత్రం రూ.6500 కోట్లకు వ్యాల్యూ వేసి చీప్‌గా అదానీకి ఇచ్చేశారు. మోదీకి భయపడి జగనన్న ఇలా చాలా కౌరు చౌకగా కట్టపెట్టేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు పరం చేయడం సిగ్గు చేటు. ఇది కూడా అదానీ, అంబానీలకు కట్టబెడతారనేది బహిరంగ రహస్యం. బీజేపీ ఏది అడిగితే అది , ఏ పదవి కావాలంటే ఆ పదవి జగనన్న ఇచ్చేస్తున్నారు. రాజ్యసభ, టీటీడీ సభ్యులు, సభల్లో మద్దతు ఇలా జగనన్న ముందుంటున్నారు. రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందని మద్దతు ఇస్తున్నారో అధికార, ప్రతిపక్ష పార్టీలు చెప్పగలవా?" అని షర్మిల ప్రశ్నించారు.

# సాగర తీరంలో కంటైనర్ ప్రకంపనలు..
## రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

సీజ్ చేశారు. మరోవైపు కంటైనర్ ప్రకాశం జిల్లా ఈదుమూడికి చెందిన సంధ్యా ఆక్వా పరిశ్రమకి చెందినదిగా గుర్తించి ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కంపెనీని సీజ్ చేసింది.

డ్రగ్స్ కలకలంపై సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ వివరణ ఇచ్చింది. బ్రెజిల్‌లో రొయ్యల మేత కోసం ఈస్ట్ కొనుగోలు చేశాం, ఆ కంటైనర్‌లో డ్రగ్స్ లేవని వివరణ ఇచ్చుకుంది. డ్రగ్స్ లేవని నిరూపించేందుకు కూడా తాము సిద్ధమని సంధ్యా ఆక్వా నిర్వాహకులు ప్రకటించారు. అయితే సీబీఐ అధికారులు చేస్తున్న దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆటంకం కల్గించారన్న ఆరోపణలను ఖండించారు విశాఖ సీపీ రవిశంకర్. దర్యాప్తు మొత్తం సీబీఐ ఆధ్వర్యంలోనే సాగుతుందన్న ఎస్పీ.. కస్టమ్స్ సూపరిండెంట్ విజ్ఞప్తి మేరకు డాగ్ స్క్వాడ్‌ను సమకూర్చినట్లు ప్రకటించారు.
సీబీఐ విచారణ జరుగుతోంది, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కంటైనర్‌లో ఏముందో తేలే వరకు ఎవరు స్పందించవద్దని సూచించారు ఎస్పీ. ఈ సమయంలో తాము ఎన్నికల సంఘానికే జవాబుదారీ అని స్పష్టం చేశారు. ఇదంతా ఇలా ఉంటే సంధ్య ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ యాజమాన్యం ఏ పార్టీకి మద్దతు అనే కోణంలో అధికార, విపక్షాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి.

## నగరి ఎమ్మెల్యేగా జనసేన నుంచి స్వీటీ పోటీ

(మొదటిపేజీ తరువాయి)

కూడా. కానీ ఈమె వ్యాఖ్యలని ఎవ్వరూ పట్టించుకోకుండా నిత్యం వీరిపై ఏదో ఒక వార్త క్రియేట్ చేస్తూనే ఉంటున్నారు. ఇక తాజాగా స్వీటీ పై మరొక వార్త వైరల్ గా మారింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం జనసేన నుంచి నగరి ఎమ్మెల్యేగా అనుష్క పోటీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అదే నియోజకవర్గంలో ఆపోజిట్ లీడర్ అయిన రోజా కి ఇది గట్టి దెబ్బ అని చెప్పొచ్చు. ఇంతకాలం పాలిటిక్స్ కి ఎంతో దూరంగా ఉన్న అనుష్క ఉన్నట్లుండి ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు. అది కూడా జనసేన తరపు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో ఈమెకి పలువురు మద్దతుగా నిలిచారు. సినీ ఫీల్డ్ కి చెందిన వారికి వారే సపోర్ట్ చేయాలి అని అర్థం చేసుకున్న అనుష్క తన వంతు సహాయం చేస్తూ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఒప్పుకుందట. ఇక మన స్వీటీ పాపులారిటీ ఎలాంటిదో మనకు తెలిసిందే. నిజాలు మాట్లాడుతూ నిక్కొచ్చుగా ఉండే వారిలో అనుష్క శెట్టి కూడా ఒకరు. అలాంటి అనుష్క శెట్టి రోజాకి డీటుగా నిలబడడంతో దెబ్బకి షాక్ లో ఉండిపోయింది రోజా. మరి వీరిద్దరిలో ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి.(

## వైసీపీ ప్రభుత్వం ఏపీని డ్రగ్స్ రాజధానిగా మార్చింది: చంద్రబాబు

**విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టుబడటంపై చంద్రబాబు విస్మయం**

**ఘటన వెనక అధికార పక్షం హస్తం ఉండొచ్చని అరోపణ**

**ఎన్నికల కోసమే రాష్టానికి డ్రగ్స్ తెచ్చినట్టు ఉందని ఆగ్రహం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

విశాఖ పోర్టులో 25 వేల కిలోల డ్రగ్స్ స్వాధీనంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు విస్మయం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనపై మండిపడ్డారు. విశాఖ పోర్టులో సీబీఐ 25,000 కిలోల డ్రగ్స్‌ని సీబీఐ స్వాధీనం చేసుకోవడం షాక్‌కు గురిచేసిందన్నారు. డ్రగ్స్ స్వాధీనంలో ఏపీ పోలీసులు, పోర్టు అధికారులు సహకరించకపోవడం చూస్తుంటే ఈ వ్యవహారంలో అధికార పక్షం హస్తం కనిపిస్తోందని ఆరోపించారు. ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ రాష్ట్రంలోకి రావడంపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల కోసమే వైసీపీ అధిష్ఠానం డ్రగ్స్‌ను తెచ్చినట్లు తెలుస్తోందని అన్నారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ క్యాపిటల

## ఇస్రో పునర్వినియోగ రాకెట్ 'పుష్పక్'
# ప్రయోగం విజయవంతం

**కర్ణాటకలోని చిత్రదుర్గలోగల ఏయిరోనాటికల్ టెస్టింగ్ రేంజ్‌లో ప్రయోగం**

**ప్రయోగ ప్రమాణాలకు అనుగుణంగా రన్‌వేపై ల్యాండింగ్**

**రాకెట్ వ్యర్థాల నిర్వహణ, సుస్థిర అంతరిక్ష యానం అభివృద్ధి లక్ష్యంగా ఇస్రో ప్రయోగాలు**




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

దేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న పునర్వినియోగ వింగ్డ్ (విమానం తరహా రెక్కలు ఉన్న..) రాకెట్ పుష్పక్‌ను ఇస్రో నేడు విజయవంతంగా పరీక్షించింది. కర్ణాటకలోని చిత్రదుర్గలోగల ఏయిరోనాటికల్ టెస్టింగ్ రేంజ్‌లో ఈ ప్రయోగం నిర్వహించింది. ఇందులో భాగంగా పుష్పక్ తనంతట తానుగా రన్‌వేపై ల్యాండైంది. ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఇస్రో చైర్మన్ కూడా హాజరయ్యారు. అంతరిక్ష రంగంలో సుస్థిరత, వ్యర్థాల తగ్గింపు దిశగా ఇస్రో గత దశాబ్దకాలంగా పుష్పక్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది సింగిల్ స్టేజ్ టూ ఆర్బిట్ రాకెట్. అంటే..పీఎస్ఎల్వీ లాగా వివిధ దశలకు బదులు ఒకే దశలో కక్ష్యలోకి చేరుకుంటుంది. ఇందులో అత్యాధునిక ఎక్స్-33 అడ్వాన్స్డ్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్, ఎక్స్-34 టెస్ట్‌బెడ్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్, ఆధునికీకరించిన డీసీ-ఎక్స్ఏ ఫ్లైట్ డెమాన్‌స్ట్రేటర్ ఉన్నాయి. పుష్పక్‌ను విజయవంతంగా ప్రయోగించడం ఇస్రోకు ఇది మూడోసారి. గతేడాది జరిపిన పరీక్షలో ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ నుంచి వదిలిన పుష్పక్..మానవుల నియంత్రణ లేకుండా తనంతట తానుగా ల్యాండయింది. దీంతో, ఆర్బిటల్ రీఎంట్రీ సామర్థ్యం సముపార్జనలో ఒకడుగు ముందుకు వేసింది. ఇస్రో నిర్మించబోయే అంతరిక్ష స్పేస్ స్టేషన్‌కు విడిభాగాలు, వ్యోమగాముల తరలింపులో ఈ రాకెట్ కీలకం కానుంది. రూ. 100 కోట్లతో ఇస్రో 'పుష్పక్ విమాన్' ప్రాజెక్టు చేపట్టింది. 2012లో ఈ రాకెట్ డిజైన్‌కు ఆమోదం లభించడంతో ఇస్రో ఆర్ఎల్వీ-టీడీ పేరిట ఓ ప్రయోగాత్మక పునర్వినియోగ రాకెట్ మోడల్‌ను రూపొందించింది. ఈ రాకెట్ సామర్థ్యాలను 2016లో తొలిసారిగా పరీక్షించారు. పునర్వినియోగ సామర్థ్యం ఉన్న రాకెట్‌తో అంతరిక్ష ప్రయోగాల్లో వ్యర్థాల విడుదల తగ్గుతుందని ఇస్రో చెబుతోంది.

## టీడీపీ మూడో జాబితాలో..
# సీనియర్లు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

లీడర్లు దేవినేని ఉమా, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, కళా వెంకట్రావు పేర్లు కనపడలేదు. దీంతో సీనియర్లలో ఆందోళన కనిపిస్తోంది.

**టీడీపీ లోక్‌సభ అభ్యర్థులు వీళ్లే..**

శ్రీకాకుళం %--% కింజరపు రామ్మోహన్ నాయుడు
విశాఖపట్నం %--% మాత్కుమిల్లి భరత్
అమలాపురం %--% గంటి హరీష్ మాధుర్ఏ
లూరు %--% పుట్టా మహేష్ యాదవ్వి
జయవాడ %--% కేశినేని శివనాథ్ ( చిన్ని)
గుంటూరు %--% పెమ్మసాని చంద్రశేఖర్
నరసరావుపేట %--% లావు శ్రీ కృష్ణదేవరాయలు
బాపట్ల %--% టి. కృష్ణ ప్రసాద్
నెల్లూరు -వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,
చిత్తూరు %--% దగ్గుమళ్ల ప్రసాద్ రావు
కర్నూలు%--% బస్తిపాటి నాగరాజు
నంద్యాల %--% బైరెడ్డి శబరి
హిందూపూర్ %--% బీకే పార్థసారథి

**అక్కడ మతాబులు.. ఇక్కడ మంటలు**

టీడీపీ మూడోవ జాబితా విడుదల అనంతరం గుంటూరు, కృష్ణా జిల్లాల్లో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించగా.. మరో వైపు సీటు దక్కని నేతల అనుచర వర్గం ఆందోళన, ఆగ్రహంతో రగిలిపోతోంది. నరసరావుపేటలో డాక్టర్ అరవింద బాబుకు టిక్కెట్టు ఇవ్వాల్సిందేనని టీడీపీ శ్రేణులు రెండు రోజులుగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామిరెడ్డి అనే టీడీపీ కీలక నేత ఏకంగా ఆత్మహత్యకు యత్నించారు. పైగా ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలకు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ఎట్టకేలకు డాక్టర్ అరవిందు బాబుకు టిక్కెట్టు ఖరారు చేయటంతో స్థానిక కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. ఇక నిన్నటి వరకూ కుతకుతలాడిన పెనంలూరు.. చల్లారి పెనమలూరుగా మారింది. తనకు టిక్కెట్లు వస్తుందో రాదోనని మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఎంతో మధనపడ్డారు. ఒకసారి దేవినేని ఉమామహేశ్వరరావు పేరు, మరో సారి ఆలపాటి రాజా పేరు తెరమీదకు రావటంతో నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఖిన్నులయ్యారు. ఇలాంటి స్థితిలో బోడే ప్రసాద్ కే టిక్కెట్టు ఖరారు కావటంతో.. పెనమలూరు టీడీపీ శ్రేణులు ఇక గెలుపు మాదే అంటూ సంబరాలు చేస్తున్నారు.

**మైలవరంలో మంటలు**

మైలవరం టిక్కెట్టు వసంత కృష్ణ ప్రసాద్ కే దక్కటంతో %ొా% ఇటు మాజీ మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు, అటు స్థానిక నేతలు బొమ్మసాని సుబ్బారావు, గన్నే ప్రసాద్ వర్గాలు నిరుత్సాహపడ్డాయి. ముఖ్యంగా ఎట్టి పరిస్థితిలోనూ చివరి క్షణంలోనైనా అధిష్టానం కరుణిస్తుందని ఆశించిన మాజీ మంత్రి దేవినేని ఉమా బిక్క చచ్చిపోయారు. టిక్కెట్టు కోరిన వర్గం వసంత కృష్ణ ప్రసాద్తో పని చేయటానికి అంగీకరించటం లేదు. ఉమా వర్గీయులైతే ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం ఈ వర్గాలను ఏరీతిలో సముదాయిస్తుందో వేచి చూడాల్సిందే.

**శీకాకుళంలో అగ్గి మీద గుగ్గిలం**

శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నియోజకవర్గం ఇంచార్జ్ గుండ లక్ష్మీదేవికి కాకుండా గొండు శంకరకు ఇస్తున్నట్లు ప్రకటించడంతో గుండ లక్ష్మీదేవి అనుచరులు, అభిమానులు, పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవికి టిక్కెట్ రాకపోవడంతో శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లిస్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని తీవ్ర వత్తిడి తీసుకు వచ్చారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ చెందిన బ్యానర్లను, గుండు లక్ష్మీదేవి దగ్గర ఉన్న తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలనుతగులు పెట్టారు. అభిమానులు, అనుచరులు కార్యకర్తలు నుంచి వస్తున్న ఒత్తిడి మేరకు ఆమె రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలా? వద్దా? అన్నదానిపై అమెరికాలోని ఆమె కుమారుడు శివగంగాధరతో ఫోన్లో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లో శివ గంగాధర్ జిల్లాకు వచ్చి ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపై తెలియజేస్తారని, ఆ మేరకు గుండ దంపతులు ఒక నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలుస్తోంది.

**అసెంబ్లీ టీడీపీ అభ్యర్థులు ..**

శ్రీకాకుళం%--% గొండు శంకర్వ
లాస %--% గౌతు శిరీష
పాతపట్నం %--% మామిడి గోవింద్ రావు
శృంగవరపు కోట%--% కోళ్ల లలిత కుమారి
కాకినాడ సిటీ%--% వనమాడి వెంకటేశ్వరరావు
అమలాపురం%--% అయితాబత్తుల ఆనందరావు
పెనమలూరు%--% బోడె ప్రసాద్
మైలవరం %--% వసంత కృష్ణ ప్రసాద్
నరసరావుపేట%--% చదలవాడ అరవింద్ బాబు
చీరాల%--% మాల కొండయ్య
సర్వేపల్లి%--% సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

## ఏపీ ఎన్నికలపై జనసేన
# స్పెషల్ ఫోకస్..

(మొదటిపేజీ తరువాయి)

రెండు, మూడు రోజులుగా పార్టీ కార్యాలయంలోనే ఉన్న నాగబాబు.. ఆయా నియోజకవర్గాల్లోని అసంతృప్తులను బుజ్జగిస్తున్నారు. టిక్కెట్ దక్కని పలువురు నేతలు.. పార్టీ మారుతుండడంతో వారిని ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు. విశాఖ, శ్రీకాకుళం, అమలాపురం, పి.గన్నవరం, భీమిలి, తిరుపతి, గుంటూరు, అనంతపురం నియోజకవర్గ నేతలతో సమావేశం అయ్యారు. కూటమిలో కలిసి పనిచేసి టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు సహకరించాలంటూ జనసేన నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక సముచిత న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తున్నారు నాగబాబు..

**అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చేందుకు ప్రయత్నం..**

ఇక.. జనసేన పార్టీలో చీలిక రాకుండా ఆ బాధ్యతలను భుజాలపై వేసుకున్నారు నాదెండ్ల మనోహర్. కొన్ని నియోజకవర్గాల్లో జనసేన పార్టీలోనే అభ్యర్థుల మధ్య పోటీ ఎక్కువగా ఉంది. దాంతో.. ఒకరికి సీటు దక్కగా.. మరొకరికి చాన్స్ మిస్ అయింది. ఈ క్రమంలోనే.. టిక్కెట్ దక్కని అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా.. విజయవాడ వెస్ట్ జనసేనలో రోజురోజుకీ వివాదం ముదురుతుండడంతో ఇప్పటికే పోతిన మహేష్‌తో మాట్లాడారు మనోహర్. తాజాగా.. రామచంద్రపురం నేతలతో భేటీ అయ్యారు. సీటు తమకే కేటాయించాలంటూ రామచంద్రపురం జనసేన నేతలు.. మంగళగిరి జనసేన ఆఫీస్ ముందు ఆందోళనకు పిలుపునివ్వడంతో వారిని తెనాలి పిలిపించి మాట్లాడారు. వాస్తవానికి.. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాల్లో జనసేన పోటీ చేస్తుండగా.. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అధినేతతో పాటు ఏడుగురు అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన జనసేన.. మరో 9 మందికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. రెండు పార్లమెంటు స్థానాలపైనా క్లారిటీకి వచ్చింది. మిగిలిన ఐదు అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులకు సంబంధించి చివరి దశ కసరత్తు కొనసాగుతోంది. ఆ ప్రక్రియ.. రెండు మూడు రోజుల్లో కంప్లీట్ చేసి ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు జనసేన అధినేత.

**ఉభయ గోదావరి జిల్లాలపై పవన్ మరింత ఫోకస్..**

తాజాగా.. హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్‌కళ్యాణ్.. ఎన్నికల ప్రచారం, ఉమ్మడి సభలతోపాటు ఇతర అంశాలపై చర్చించారు. ఇవాళ మంగళగిరి జనసేన ఆఫీస్‌లో ఎన్నికల ప్రచారానికి సంబంధించి పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. జనసేన పోటీ చేసే అన్ని స్థానాల్లో ఈ సారి గెలిచి చూపిస్తామంటున్న పవన్.. ఆయా నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా.. ఉభయ గోదావరి జిల్లాలపై మరింత ఫోకస్ పెట్టారు. అలాగే.. కూటమి పార్టీలు పోటీ చేసే నియోజకవర్గాల్లోనూ ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే.. ఉమ్మడి సభలు, సమావేశాలు, అభ్యర్థుల గెలుపు, ఉమ్మడి మేనిఫెస్టో లాంటి అంశాలకు పవన్ ఫైనల్ టచ్ ఇచ్చే పనిలో ఉన్నారు. మొత్తంగా.. జనసేన పార్టీ మూడంచెల వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఒకవైపు పవన్‌కళ్యాణ్, మరోవైపు నాగబాబు, నాదెండ్ల దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పార్టీలోని వర్గాలను సెట్‌రైట్ చేస్తూనే.. టిక్కెట్ దక్కని నేతలను దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు కీలక నేతలు..

## సిట్టింగ్ వర్సెస్ సెట్టింగ్..
## పిఠాపురంలో
## సీఎం జగన్ భలే ఫిట్టింగ్..




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

పవన్ కళ్యాణ్ ఈసారి పిఠాపురంలో గెలిచి ఎన్నికల్లో బోణీ కొడతారా లేదా అన్న చర్చ ఏపీ మొత్తంలో కాకరేపుతోంది. ఆయన్ను ఎలాగైనా ఓడించాల్సిందే అని కంకణం కట్టుకుంది వైసీపీ. లక్ష మెజారిటీ అంటూ నువ్వు రెచ్చగొడితే మేం చూస్తూ ఊరుకుంటామా.. అనేది రివర్స్ ఛాలెంజ్. పవన్‌కి షాకివ్వడానికి వైసీపీ వేసిన తాజా పాచిక.. సిట్టింగ్ ఎమ్మెల్యే దొరబాబు. మీరు లక్ష నోట్లు పంచినా నాకు లక్ష ఓట్ల మెజారిటీ ఖాయం.. అని రూలింగ్ పార్టీని డైరెక్ట్‌గా సవాల్ చేశారు పవన్ కల్యాణ్. దీంతో పిఠాపురం అసెంబ్లీ సీటు ఇంకాఇంకా హీటెక్కింది. తన ఫాలోయింగ్‌ను, తన ఫ్యాన్స్‌ని, తన ఫ్యామిలీని కూడా రంగంలోకి దింపి.. పిఠాపురం తనకు ఎంత ప్రతిష్టాత్మకమో చేతల్లోచూపిస్తున్నారు పవన్‌కల్యాణ్. కూటమిలో మిగతా పార్టీల క్యాడర్‌ని కూడా తన వైపు తిప్పుకున్నారు. పీకే సెట్టింగ్ ఇలా ఉంటే.. జగన్ ఫిట్టింగ్ మరోరేంజ్‌లో ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆన్‌ది వే అంటోంది వైసీసీ. టికెట్ దక్కలేదని డీలా పడ్డ పిఠాపురం సిట్టింగ్ ఎమ్మెల్యే పెండెం దొరబాబును సైతం లైన్లోకి తీసుకుంది వైసీపీ అధిష్టానం. సీఎంవో పిలుపుతో తాడేపల్లి వెళ్లిన దొరబాబు జగన్‌ని కలిశారు. పిఠాపురంలో గెలుపు మనకు చాలా ముఖ్యం, వంగాగీతని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందే అని సిట్టింగ్ ఎమ్మెల్యేకి టార్గెట్ పెట్టారు జగన్. మళ్లీ అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని జగన్ హామీ ఇవ్వడంతో సీరియస్‌గా వర్క్‌మోడ్‌లోకి వచ్చేశారు సిట్టింగ్ ఎమ్మెల్యే. పిఠాపురం ప్రస్తుత అభ్యర్థి వంగా గీతకు పూర్తి కోఆపరేషన్ ఇస్తూ.. తన అనుచర వర్గాన్ని ప్రచారంలో దింపారు పెండెం దొరబాబు. నాటోన్లీ కాపు సామాజికవర్గం.. అందరూ నావాళ్లే ఆంటూ సామాజిక సమీకరణాల్ని బ్యాలెన్స్ చేస్తూ పిఠాపురం మొత్తాన్ని రౌండప్ చేస్తున్నారు వంగా గీత. పిఠాపురంపై పవన్ పెట్టుకున్న కాన్ఫిడెన్స్ లెవల్స్‌ని చూసి.. ఆయన బద్ధ వ్యతిరేకులంతా ఒక్కటౌతున్నారు. పవన్ పేరు వింటేనే మండిపడే కాకినాడ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి సైతం సీన్లోకొచ్చేశారు. ఆరునూరైనా పిఠాపురం మళ్లీ వైసీపీదే అనేది వీళ్లందరికున్న విశ్వాసం. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక.. రెండుచోట్లా ఓడించిన వైసీపీ.. ఈసారి కూడా పవన్‌కి పరాజయాన్ని రుచిచూపాలన్న పట్టుదలతో ఉంది. ఫస్ట్‌టైమ్ విక్టరీ కోసం సెట్టింగేసుకున్న పవన్, సిట్టింగ్ సీటు వదులుకోకూడదని వైసీపీ.. ఇలా పిఠాపురం చుట్టూ రాజకీయం రసవత్తరంగా మారింది.

## మరోసారి ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దు

**మంగళగిరి ప్రజలకు నారా లోకేశ్ విజ్ఞప్తి**

**మంగళగిరి నియోజకవర్గంలో జోరుగా నారా లోకేశ్ ప్రచారం**

**నేడు పలు ప్రాంతాల్లో రచ్చబండ సభలు**

**ఆర్కేని రెండుసార్లు గెలిపించినా ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్న లోకేశ్**

**దేశమంతా మంగళగిరి వైపు చూసేట్టు చేస్తానని హామీ**

**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేడు మంగళగిరి రూరల్ మండలం బేతపూడి, నవులూరు, తాడేపల్లి డోలాస్ నగర్ లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రచ్చబండ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, మరోమారు ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దని మంగళగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ రెండుసార్లు ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు... మీ జీవితంలో ఏమైనా మార్పు వచ్చిందా?అని ప్రశ్నించారు.

"రెండు నెలల క్రితం ఆర్కే వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ... జగన్ మంగళగిరి నియోజకవర్గానికి ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదని, అందుకే పార్టీ మారుతున్నాని చెప్పారు. కొండ, కాలువ పోరంబోకు, రైల్వే, అటవీ, దేవాదాయ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తానని అన్నారు. చేనేతలను ఆదుకుంటానని, మంగళగిరికి ప్రతి ఏడాది 2వేల కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి? ప్రత్యేక నిధులు, ఇళ్ల పట్టాలు ఏమయ్యాయి?

ప్యాకేజి కుదిరాక మళ్లీ వైసీపీలో చేరి జగనంతటోడు లేడంటున్నారు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. అమరావతే రాజధానిగా ఉంటుందని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మూడు రాజధానులకు మొదట ఓటేసింది ఆర్కేనే. ఆయన మాటలు నమ్మి మంగళగిరి ప్రజలు మరోసారి మోసపోవద్దు" అనిలోకేశ్ స్పష్టం చేశారు.

**దేశమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా**

2019లో 21 రోజుల ముందు మంగళగిరి నియోజకవర్గానికి వచ్చాను. అప్పుడు మీ సమస్యలు నాకు తెలియవు, నా గురించి మీకు తెలియదు. అయినా బేతపూడిలో నాకు మెజారిటీ ఇచ్చారు. ఏదేమైనా మంగళగిరిలో నేను ఓడిపోయినప్పటికీ ఇక్కడి ప్రజల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను.

రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తే దేశం మొత్తం మంగళగిరి వైపు చూసేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాలువ, కొండ పోరంబోకు, దేవాదాయ, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేసి పట్టాలిస్తాం.

కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇళ్లు కట్టించి ఇస్తాం. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన కరెంట్ ఛార్జీలు, పన్నుల భారం తగ్గిస్తాం.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 23 మార్చి 2024

www.viswamvoice.com




## మూలపేట, వజ్రకూటం'సంధ్య ఆక్వా'లో

# సీబీఐ దాడులు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం మూలపేట, ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటంలోనూ ఉన్న సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ - రొయ్యల మేత తయారీ పరిశ్రమల్లో శుక్రవారం సీబీఐ దాడులు చేసింది. మూలపేట సంధ్యా ఆక్వాలో ఉదయం 11 గంటల సమయం నుంచి ఏడుగురు సీబీఐ అధికారుల బృందం వివిధ భాగాల్లో తనిఖీలు చేపట్టింది. పరిశ్రమలో పని చేస్తున్న సిబ్బంది, కూలీల వివరాలు సేకరించారు. ల్యాబ్ను పరిశీలించి ఫోరెనిక్స్ బృందాన్ని పిలిపించారు. వైజాగ్ నుంచి ఫోరెనిక్స్ బృందం పరిశ్రమకు చేరుకుంది. ల్యాబ్లో ఉన్న వివిధ కెమికల్స్ శాంపిల్స్ ను సేకరించారు. వీటిని పరిక్షల నిమిత్తం వైజాగ్ కు తరలించారు. కాగా వజ్రకూటంలోని పరిశ్రమలో మధ్యాహ్నం 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకూ సిబిఐ బృందం సోదాలను చేపట్టింది. పరిశ్రమకు చేరుకున్న బృందాన్ని సిబ్బంది కొంత సమయం నిలువరించే ప్రయత్నం చేశారు. ముందుగా పూర్తైన రెండో ముఖద్వారంను పూర్తిగా మూసివేసి, మొదటి ముఖద్వారం నిర్మాణ పనులను చేపడుతున్నారు. మూసేసిన రెండో ముఖద్వారం వద్దకు సిబిఐ బృందం చేరుకోగానే పరిశ్రమ సెక్యూరిటీ సిబ్బంది కార్యాలయం లోపలికి ఫోన్ సమాచారం చేరవేసారు. దీంతో బృందాన్ని లోపలకు రానీయొద్దని యాజమాన్యం ఆదేశించింది. ఫలితంగా సెక్యూరిటీ సిబ్బంది సిబిఐ అధికారుల బృందాన్ని కొంత సేపు తలుపుల బయటనే నిలువరించింది. దీంతో మొదటి ముఖ ద్వారం సమీపంలోని చెట్టు, పుట్టలను దాటుకుని సిబిఐ బృందం అక్రమంగా లోపలికి ప్రవేశించింది. పరిశ్రమ లోపల ఆసాంతం పరిశీలించింది. పరిశ్రమలో పని చేస్తున్న సిబ్బంది, కూలీల వివరాలు సేకరించారు. ఐతే ఈ పరిశ్రమ ఇంకా నిర్మాణ దశలోనే ఉండటంతో ఏ అహేతుకమైన విషయాలు సిబిఐ దృష్టికి రాలేదు. దీంతో పరిశ్రమ ఛాయా చిత్రాలు, చలన చిత్రాలను మాత్రమే తీసుకుని సిబిఐ బృందం తిరిగి విశాఖపట్నంనకు బయలు దేరింది. విశాఖపట్నం ప్రైవేటు పోర్టులో సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమకు సంబంధించిన, నెల్లూరు జిల్లా పరిశ్రమ కోసం బ్రెజిల్ దేశం నుంచి తెప్పించిన రూ. 10,000 కోట్లకు పైబడిన విలువ కలిగిన 2.5 టన్నుల 25,000 కేజీల) మాదక ద్రవ్యాల (ప్రస్తుతానికి యాజమాన్యం చెపుతున్నట్టు డ్రైడ్? ఈస్ట్ ముడి పదార్థం) ఉన్న కన్ సైన్ మెంట్ కంటైనర్ ను సిబిఐ అధికారులు గురువారం గుర్తించి వెనువెంటనే స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కు చెందిన అన్ని శాఖల పరిశ్రమల్లోనూ సిబిఐ తనిఖీలు చేపడుతున్న క్రమంలో మూలపేట, వజ్రకూటం పరిశ్రమల్లో కూడా సిబిఐ ఈ సోదాలను చేపట్టింది. అయితే ఈ రెండు చోట్ల ఏం పట్టుబడక పోవడం విశేషం.

## ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు..

### - జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

లోక్ సభ, శాసనసభ - 2024 ఎన్నికలకు సంబంధించి ఈసీఐ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు ఆరా తిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. సాధారణ ఎన్నికలు 2024 సంబంధించిన షేడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతపై అప్రమత్తతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డితిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, అగ్నిమాపక శాఖ అధికారి ఏసుబాబు, కాకినాడ పట్టణం తహసీల్దార్ కె.చెల్లన్న దొర, రాజకీయ పార్టీల ప్రతినిధులు జీ. సాయిబాబా(టీడీపీ), ఆర్.వెంకటేశ్వరరావు(వైసీపీ), కే.విజయ రామయ్య(బీజేపీ), ఎస్.అప్పారావు (బీఎస్పీ), వాశంసెట్టి చంద్రరావు (సీపీఎం) కలెక్టరేట్ డీటీ ఎం.జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఎచీవ్ మెంట్ అవార్డు అందుకున్న ఒడిగోస్ సీఈఓ వార వినోద్, మేరీ జ్యోతి





**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక రమణయ్యపేటలోని మూడో ఏపీఎస్పి వద్ద వీజేఎస్ఎంఆర్ ఒడిగోస్ కార్యాలయంలో అభినందన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీజేఎస్ఎంఆర్ ఒడిగోస్ టెక్నాలజీస్ మేనేజింగ్ పార్టనర్ వార వినోద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ బుధవారం ఢిల్లీలోని హెూటల్ రాడిసన్ బ్లులో జరిగిన గ్లోబల్ ఎచీవ్ మెంట్ అవార్డు ప్రధానోత్సవంలో జాతీయ టూరిజం శాఖామాత్యులు శ్రీపాద ఏసో నాయాక్ మరియు బాలీవుడ్ హీరోయిన్ ఊర్మిళ చేతుల మీదుగా బెస్ట్ సాఫ్ట్ వేర్ అండ్ ట్రైనింగ్ రెక్యూరిటిమెంట్ కంపెనీ ఇన్ సౌత్ ఇండియా కేటగిరీలో గ్లోబల్ ఎచీవ్ మెంట్ అవార్డు అందుకోవడం జరిగింది అని తెలియజేసారు. ఈ సందర్భంగా సీవైఎఫ్ డైరెక్టర్ మూర్తి రాజు మాట్లాడుతూ నాణ్యతో కూడిన శిక్షణ అందించడం వల్ల ఈ అవార్డు లభించదని వీజేఎస్ఎంఆర్ ఒడిగోస్ చేస్తున్న సేవలను కొనియాడారు. పోస్టల్ యూనియన్ నాయకులు వార సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిగోస్ కు ఈ అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తంజేస్తూ మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు. అవార్డు గెలుచుకున్న వీజేఎస్ఎంఆర్ ఒడిగోస్ ను డా వంశీకృష్ణ రాజా, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జంగా గగరిన్, వాసిరెడ్డి ఏసుదాస్, డా పీవీవీ సత్యనారాయణ, ధర్మరావు, రేఖరెడ్డి అబ్రహం, బాలాజీ, జాషువగిరి, మచ్చా బుజ్జి, జి విల్సన్, మేరీ జ్యోతి, ఒడిగోస్ మేనేజర్ శిరీష, ప్రియా, లారా, విజయ్, మౌలిక మరియు బోధనా సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా





వివిధ అత్యవసర సేవలలో పనిచేస్తూ పోలింగ్ రోజున తాము నమోదైన పోలింగ్ స్టేషన్ లో ఓటు వేయలేని ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమీషన్ సూచించిన రాష్ట్రంలోని 33 అత్యవసర సేవా విభాగాల ఉద్యోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ విభాగాల వివరాలుః 1. మెట్రో 2.రైల్వే (ప్రయాణికులు, సరుకు) రవాణా సేవలు 3. ఎన్నికల కమీషన్ జారీ చేసిన అధారిటీ లేఖలతో పోలింగ్ రోజు వార్తల కవరేజి చేయు మీడియా ప్రతినిధులు 4. విద్యుత్ శాఖ 5. బిఎస్ఎన్ఎల్ 6. పోస్టల్, టెలిగ్రామ్స్ 7.దూరదర్శన్ 8. ఆలిండియా రేడియో 9. రాష్ట్ర మిల్క్ యూనియన్లు, పాల సహకార సంఘాలు 10.ఆరోగ్య శాఖ 11. ఫుడ్ కార్పోరేషన్ 12.విమానయానం 13.రోడ్డు రవాణా సంస్థ 14. అగ్నిమాపక సేవలు 15.ట్రాఫిక్ పోలీస్ 16.ఆంబులెన్స్ సేవలు 17.షిప్పింగ్ 18.ఫైర్ ఫోర్స్ 19.కారాగారాలు 20.ఎక్సైజు 21.వాటర్ అధారిటీ 22.ట్రజరీ సేవలు 23. సమాచార,పౌర సంబంధాల శాఖ 24. అటవీ శాఖ 25.పోలీసు 26.పౌరరక్షణ, హెూంగార్డులు27.ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు 28.ఎనర్జీ 29. ఎయిర్ పోర్ట్ అధారిటీ ఆఫ్ ఇండియా 30.ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో 31.డిపార్టుమెంట్ ఆఫ్ పిడబ్ల్యూడి 32.నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్లు 33.విపత్తు నిర్వహణ. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొరకు జిల్లాలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగే ఇందుకు అవసరమైన ఫారమ్-12డి లను అందుబాటులో ఉంచుతున్నామని ఆమె తెలిపారు.

## 24న గౌరపూర్ణమి (హెూలీ)

### అఖండ హరినామ సంకీర్తనం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీల భక్తి వైభవ్ పూరి గోస్వామి మహారాజ్ వారి దివ్య ఆశీస్సులతో గోదావరి ఉత్కల్ సేవా సమాజ్ వారి సహకారంతో స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణ చైతన్య ఆశ్రమంలో గౌరపూర్ణమి(హెూలీ) సందర్భంగా ఆదివారం అఖండ హరినామ సంకీర్తనం జరుగుతుంది. ఉదయం 7 గంటలకు నగర సంకీర్తనతో గోదావరి నదీ జల పూర్ణ కలశం స్థాపనతో అఖండ హరినామ సంకీర్తన ప్రారంభమవుతుంది. 24 గంటల పాటు సంకీర్తన కొనసాగుతుంది. సోమవారం ఉదయం 9 గంటలకు హరినామ సంకీర్తన సమాప్తం అవుతుంది.

**25న శ్రీ చైతన్య మహాప్రభు 537వ ఆవిర్భావ మహెూత్సవం**

కాగా శ్రీ చైతన్య మహాప్రభు 537 వ ఆవిర్భావ మహెూత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం 7 గంటల నుండి పంచామృత ఫల పుష్పాలతో స్వామి వారికి విశేష అభిషేకం హారతి, హెూలీ అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగునని శ్రీకృష్ణ చైతన్య మిషన్ డిప్యూటీ సెక్రటరీ అండ్ టెంపుల్ ఇన్చార్జి శ్రీపాద హరిదాసు బ్రహ్మచారి తెలియజేశారు.

### ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో జరుపుకోవాలని

## పామూరులో కవాతు నిర్వహించిన పోలీస్ బలగాలు

### కనిగిరి డిఎస్పి రామరాజు



**విశ్వం వాయిస్ కనిగిరి/ పామూరు**

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున , పట్టణంలో 144 సెక్షన్ విధించడమైందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని, అభద్రత భావానికి గురికాకుండా స్వచ్ఛందంగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కును ప్రజలు వినియోగించుకోవాలని శుక్రవారం సాయంత్రం డి.ఎస్.పి, రామరాజు, సి ఐ రామనాయక్, ఎస్ఐ సైదుబాబు లు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు పట్టణంలోని ప్రధాన వీధులలో పోలీస్ కవాత్ నిర్వహించారు. కనిగిరి సీఐ డి వెంకటేశ్వరరావు, సి ఎస్ పురం ఎస్సై ప్రేమ్ కుమార్, వెలిగండ్ల ఎస్సై ఎం శివ తదితరులు పాల్గొన్నారు.

**సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలునిషేధం**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీ నాయకులైన, ఇతరులైన సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలు, కులాల ప్రస్తావనలు పోస్ట్ చేయకూడదని, పోలీసు నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని డిఎస్పి రామరాజు, పామూరు సిఐ ఎం రామ్ నాయక్ లు హెచ్చరించారు.

# సత్తా ఉంటే నన్నెదుర్కో.. అమాయకులైన వాలంటీర్లపై కాదు

**-తనకు మద్దతుగా ప్రచారం చేస్తున్నట్టు ఒక్క ఆధారం ఉందా..**

**-సమగ్ర విచారణ చేయమని ఆర్వోకు లేఖ రాస్తా**

**- మీడియా సమావేశంలో రాజమండ్రి ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాజమండ్రి టీడీపీకి చెందిన ఆదిరెడ్డి అప్పారావు, ఆయన కుమారుడు వాసుకు మొదటి నుంచి వాలంటీర్లు అంటే ఎందుకు భయమో తెలియదని, పాపం ఆడపిల్లలపై కక్ష ఎందుకని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక ఆడపిల్లలైన వాలంటీర్లపై ప్రతాపం చూపడం మొగతనం కాదన్నారు. తన ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొన్నారని రాజమండ్రి అర్బన్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడం, 23 మంది వాలంటీర్లను సస్పెండ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. ఒక పార్టీ అభ్యర్థిగా ఇంటింటికీ వెళ్ళినప్పుడు ఓటు కోసం వాలంటీర్ల ఇంటికి కూడా వెళ్ళడం జరిగిందన్నారు. వాలంటీర్ల ఇళ్ళకే కాదు..ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్ళకు, పోలీసు శాఖకు చెందిన వారి ఇళ్ళకూ వెళ్ళానని, మీడియా ప్రతినిధుల ఇళ్ళకు కూడా ఓటు వేయమని తన ప్రచారంలో భాగంగా వెళ్ళానని చెప్పారు. ప్రజలను ఓటు అడగడం తప్పన్నట్టు, వాలంటీర్లు అక్కడ ఉండటం జరగరాని మహా నేరమేదో జరిగిపోయినట్టు టీడీపీ నేతలు చిత్రీకరించడం దారుణమన్నారు. సామాన్య కుటుంబాలకు చెందిన వాలంటీర్లకు నెలకు రూ.5,800 లు వచ్చే వేతనాన్ని సస్పెండ్ వేటు కారణంగా రాకుండా టీడీపీ నేతలు చేశారన్నారు. నేను వారి ఇళ్ళ వద్దకు వెళ్ళినప్పుడు అందరితో పాటే తన వెనుకో ముందో ఉంటే ఉండొచ్చు..అది ప్రచారం ఎలా అవుతుందని ప్రశ్నించారు. పనిగట్టుకుని ఇళ్ళకు వెళ్ళి తనకు మద్దతుగా ప్రచారం చేస్తే మార్గదర్శకాలు ఉల్లంఘించినట్టు అవుతుందని, అది నేరమన్నారు. ఆ విధంగా వాలంటీర్లు ప్రచారం చేసినట్లు ఒక్క ఫొటో, వీడియో చూపగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత హిందూపూర్ నియోజకవర్గంలో బాలకృష్ణ పేరున చీరలు పంపిణీ చేశారని, అది ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు ఉల్లంఘించినట్లే అన్నారు. ఎలక్షన్ కమిషన్ చర్య తీసుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తే..అప్పటికి ఎన్నికల కోడ్ లేదని, అయినా ఆదిరెడ్డి కుటుంబం గుండెలు బాదుకుంటూ నానా రభసా చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్ళి నేను చేసిన అభివృద్ధి చెప్పుకుంటే అదీ తప్పేనని ఫిర్యాదులు చేయడం టీడీపీ ఆదిరెడ్డి కుటుంబంలో అలజడి, భయం అర్థం అవుతోందన్నారు. ఆదిరెడ్డి కుటుంబ సభ్యులు 16 ఏళ్ళపాటు అధికారంలో ఉండి ఒక్క అభివృద్ధి పనిచేయలేదని, ఒక్కరికి మంచి చేయలేదన్నారు. రాజమండ్రి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒకే రోజు 25 వేల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలిస్తే జీర్ణించుకోలేని ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీను గంగవెర్రిలెత్తిపోయి రకరకాల విమర్శలు, ఆరోపణలు చేశారన్నారు. ఇళ్ళ పట్టాల పంపిణీ విషయం చెప్పడం కూడా నేరమే అన్నట్టు మాట్లాడుతున్నారని ఎంపీ భరత్ ఎద్దేవా చేశారు. వాలంటీర్ల సస్పెండ్ విషయం మరోసారి దర్యాప్తు జరిపి, న్యాయం చేయాలని రిటర్నింగ్ అధికారిని కోరతానని, అందుకు స్పందించకుంటే సస్పెండ్ అయిన వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత తనదని ఎంపీ భరత్ ప్రకటించారు.

## ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

- సువిదా యాప్ లో దరఖాస్తు చేసుకోవాలి
- సంభందిత పత్రాలు ఆర్వో లకి అందచేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు నేపధ్యంలో ప్రచారం, అనుబంధ కార్యక్రమాల కోసం ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారి, నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు నుంచి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సంబంధిత అనుమతుల వివరాలూ కూడా ఆయా ప్రకటన లో తప్పనిసరిగా పొందు పరచాలని స్పష్టం చేశారు.

**అనుమతి ఇచ్చే అంశాలు:**

**పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గం -అనుమతులు- స్థాయి ఆమోదం పొందే అధికారం**

**ప్రధాన ఎన్నికల అధికారి**

1.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ద్వారా ప్రచారం/ప్రచార సామగ్రిని రవాణా చేయడానికి వాహన అనుమతి

2.స్టార్ క్యాంపెయినర్లు మరియు పార్టీ ఆఫీస్ బేరర్ల కోసం వాహన అనుమతి కోసం దరఖాస్త

3.వీడియో వ్యాన్ అనుమతి కోసం దరఖాస్తు

**జిల్లా ఎన్నికల అధికారి:**

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ జిల్లా స్థాయి ఆఫీస్ బేరర్ కోసం వాహన అనుమత

- హెలికాప్టర్ మరియు హెలిప్యాడ్ కోసం దరఖాస్తు
- ఎయిర్ బెలూన్స్ కోసం అప్లికేషన్
- రిటర్నింగ్ అధికారి పార్లమెంటు
- సమావేశం మరియు లౌడ్ స్పీకర్ నిర్వహించడానికి అనుమతి కోసం దరఖాస్తు
- తాత్కాలిక పార్టీ కార్యాలయాన్ని తెరవడానికి దరఖాస్తు

**వాహన అనుమతి కోసం దరఖాస్తు:**

- ఊరేగింపు మరియు లౌడ్ స్పీకర్ తీసుకోవడానికి అనుమతి కోసం దరఖాస్తు
- స్ట్రీట్ కార్నర్ మీటింగ్ మరియు లౌడ్ స్పీకర్ కోసం అనుమతి కోసం దరఖాస్తు
- రోస్ట్రమ్ / బారికేడ్ నిర్మాణానికి అనుమతి
- వాహనాల అనుమతి కోసం దరఖాస్తు (ఇంట్రా డిస్ట్రిక్ట్)
- ఎయిర్ బెలూన్స్ కోసం అప్లికేషన్
- లౌడ్ స్పీకర్ లేకుండా సమావేశాన్ని నిర్వహించడానికి అనుమతి కోసం దరఖాస్తు
- ఇంటింటికి ప్రచారము కోసం దరఖాస్తు
- అభ్యర్థి కోసం పూర్తి అసెంబ్లీ ప్రాంతానికి ఒక వాహనం
- పార్లమెంటు లోపల వాహనలకి అనుమతి
- లౌడ్ స్పీకర్ అనుమతి కోసం దరఖాస్తు
- లౌడ్ స్పీకర్ అనుమతితో వాహనం కోసం దరఖాస్తు
- కరపత్రాల పంపిణీకి ) వీడియో ప్రదర్శన దరఖాస్తు

(ముద్రణ /ప్రసారం లో దిగువున సంభందిత అనుమతి వివరాలతో)

- బ్యానర్ మరియు జెండాలను ప్రదర్శించడానికి దరఖాస్తు
- ర్యాలీ కోసం దరఖాస్తు
- సహయ రిటర్నింగ్ అధికారి (పార్లమెంటు)
- అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ కోసం పూర్తి అసెంబ్లీ ప్రాంతానికి ఒక వాహనం

పార్టీ/పార్టీ కార్యకర్త కోసం ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక వాహనం

## నిజాయితీగల నాయకుడికి పట్టం కట్టండి



**గజపతినగరం, విశ్వం వాయిస్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే నిజాయితీగల నాయకుడికి పట్టం కట్టాలని గజపతినగరం నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు పిలుపునిచ్చారు. గజపతినగరం నియోజకవర్గం గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం గ్రామంలో ఆయన శుక్రవారం ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే తాను ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ సంబంధిత అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గానికి ఎంతమంది ఎమ్మెల్యేలు ఎన్నికైనప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని ఆయన విమర్శించారు. ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నన్ను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషిచేసి, నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామంలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## కాకినాడ సిటీ ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వనమాడి కొండబాబు : సంబరాల్లో కార్యకర్తలు





**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలుగు దేశం పార్టీ అధిష్ఠానం సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగు దేశం , జనసేన, భాజాపా పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఖరారు చేయడంతో కొండబాబు నివాసం వద్ద నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసింది పోయింది. కొండబాబు అభినందనలు తెలపడానికి వచ్చిన వారితో జగన్నాథ పురం చర్చ్ స్క్వేర్ సెంటర్ కోలాహలంగా మారింది. తీన్మార్ డప్పుల మోతతో, బాణా సంచా పేలుళ్ళతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కాకినాడ సిటీ నుండి తెలుగు దేశం, జన సేన,భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేసే అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,దగ్గుపాటి పురంధేశ్వరిలకు కృతజ్ఞత లు తెలుపుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే భాద్యతలు భాగంగా ప్రధాన రాజకీయ పార్టీలు తెలుగు దేశం, జన సేన, భాజపా పొత్తులో తనకు ఈ అవకాశం కలగడం వెనుక తనపై ఉన్న నమ్మకమే కారణం అన్నారు. ఈ మూడు పార్టీల నాయకులు,క్యాడర్ ను కలగొలుపుకుని ప్రజల తరుపున పోటీ బరిలో దిగనునున్నట్లు కొండబాబు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలే ఉమ్మడి పార్టీల విజయానికి దోహదపడతాయన్నారు. ముఖ్యంగా కాకినాడ సిటీ లో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతి, అక్రమాలను, దురాగతాలను నిరోధించి ప్రజలు శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా జీవించే విధంగా నగరానికి గత వైభవం తీసుకొచ్చే విధంగా ఉమ్మడి పార్టీల సంకీర్ణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు ప్రముఖులు,పారిశ్రామిక వేత్తలు, నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థి కొండబాబుకు పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## మూడోసారి ఎమ్మెల్యేగా దీవించండి - వరుపుల సుబ్బారావు విజ్ఞప్తి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఆశీస్సులతో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను... గతంలో రెండు దఫాలు ఎమ్మెల్యేగా మన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలను అందించాను... ప్రస్తుతం మూడో దఫాగా కూడా మీ అందరి చల్లని దీవెనలతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. మీరందరూ నన్ను గెలిపించి శాశన సభకు పంపండి అని నియోజకవర్గం పార్టీ ఇంఛార్జి వరుపుల సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధి కొత్తపల్లి గ్రామంలో మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఈగల అప్పారావు శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వరుపుల పాల్గొన్నారు. ముందుగా పార్టీ నేతలు, శ్రేణులతో పలకరింపులు, పిచ్చాపాటీ అయ్యాక వరుపులకు గ్రామస్తులు శుభాకాంక్షలు, సంపూర్ణ మద్దతు తెలిపారు. మీ వెంటే మేమంతా ఉంటామంటూ నినదించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ప్రసంగించారు. ఇవి నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా చివరి ఎన్నికలు. ముచ్చటగా మూడోసారి కూడా నాకు హ్యాట్రిక్ విజయాన్ని చేకూర్చండని కోరారు. అలాగే కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ నుంచి ఇంఛార్జి చలమలశెట్టి సునీల్ కూడా జగన్ ఆశీస్సులతో మన పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గతంలో ఈయన మూడు సార్లు ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలుచుని దురదృష్టవశాత్తు పరాజయం పాలయ్యారు. ఈ సారికి తప్పకుండా మనమంతా సునీల్ ను ఎంపీగా గలిపించు కుందాం



అన్నారు. అందుకు గాను ఓటర్లైన మీరంతా సునీల్ కు ఒకటి, మరొకటి నాకు చొప్పున రెండు ఓట్లు వేసి విజయాన్ని చేకూర్చండి. అంతే కాకుండా రాష్ట్రంలో మళ్లీ మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలిచి అధికారం చేపట్టేలా, మరోమారు జగన్ ముఖ్యమంత్రి అయ్యేలా దీవించండని వరుపుల పిలుపును ఇచ్చారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి ఐతే ఇప్పుడున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ యధావిధిగా కొనసాగుతాయి. అంతే కాకుండా మరిన్ని పథకాలను జగన్ ప్రవేశ పెడతారు. మరింత అభివృద్ధి చేస్తారని వరుపుల సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం ఎంపీపీ పర్వత రాజుబాబు, పార్టీ మండల కన్వీనర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు నరాల శ్రీనివాసరావు, అన్నవరం సర్పంచ్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శెట్టిబత్తుల కుమార్ రాజా, కార్యదర్శి యడ్ల సత్యనారాయణ, వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో మూతబడిన పరిశ్రమలను తెరిపించాలి

### యాజమాన్యాల లాభాపేక్షకు బలవుతున్న కార్మికుల భవిష్యత్

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అనేక పరిశ్రమలు మూతపడి వేలాది మంది కార్మికులకు ఉపాధి దూరమైందని, తక్షణం మూసివేసిన పరిశ్రమలను తెరిపించాలని సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బిక్కవోలు మండలంలో గాయత్రి బయో ఆర్గనిక్స్ స్టార్చ్ పరిశ్రమను గుజరాత్ కు చెందిన బ్లూ క్రాఫ్ట్ అగ్రో ప్రేవేట్ లిమిటెడ్ యాజమాన్యం 2018లో కొనుగోలు చేసి 5 ఏళ్ళు పూర్తికాకుండానే నేడు కుత్రిమంగా నష్టాలు చూపించి మూసివేతకు సిద్ధపడిందని విమర్శించారు. ముడి సరుకు లభించక లే ఆఫ్ ప్రకటించాల్సి వచ్చిందని కార్మికులకు యాజమాన్యం చెప్పడాన్ని తప్పుబట్టారు. కేవలం పర్మినెంట్ కార్మికులను వదిలించుకుని, వేతన ఒప్పందాన్ని ఎగవేయడం కోసమే ఈ కృత్రిమ నష్టాలను చూపిస్తున్నారని తెలిపారు. ఈ పరిశ్రమపై ఆధారపడి 2002 సంవత్సరం నుండి 300 కుటుంబాలు, పరోక్షంగా మరొక 100 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, ఇప్పుడు మూసివేతతో ఉపాధిపోయి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో సామర్లకోట షుగర్ పరిశ్రమ మూతబడి ప్రత్యక్షంగా 2 వేల కుటుంబాలు, పరోక్షంగా వేలాది రైతుల కుటుంబాలు నష్టపోయిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు కల్పించుకుని పరిశ్రమలు నడిచేందుకు




ప్రయత్నించాలని కానీ జిల్లాలో అలాంటి ప్రయత్నాలు జగన్ హయాంలో జరగక పోవడం కార్మికులు చేసుకున్న దురదృష్టం అన్నారు. తక్షణం జిల్లా ఉన్నత అధికారులు బ్లూ క్రాఫ్ట్ యాజమాన్యంతో సంప్రదించి పరిశ్రమను తిరిగి ప్రారంభించాలని లేని పక్షంలో ప్రభుత్వమే పరిశ్రమను నడపాలని డిమాండ్ చేశారు.

## టీడీపీ అభ్యర్థి సుభాష్‌కు మద్దతుగా మైనారిటీ సెల్ సభ్యులు



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ కు మద్దతుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ ద్రాక్షారామం గ్రామం మరియు రామచంద్రపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మైనార్టీలకు రక్షణగా అండగా నిలిచేది ఒక తెలుగుదేశం పార్టీ అని కావున ముస్లింలందరూ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అయినా వాసంశెట్టి సుభాష్. అండగా నిలవాలని కోరారు. ఈసందర్భంగా రామచంద్రపురం ద్రాక్షారామం గ్రామానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో కోనసీమ జిల్లా టిడిపి మైనారిటీస సెల్ అధికార ప్రతినిధి ఎండి బషీర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రజా అబ్బాస్ మరియు రామచంద్రపురం నియోజవర్గ జనసేన నాయకుడు సయ్యద్ ఫాజిల్,ఎండి రియాజ్ ఎండి అల్లావుద్దీన్ ఎండి భాష జాన్ ఎండి షఫీ ఎండి మున్వరా తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలాఉండగా ఉమ్మడి అభ్యర్థిగా నియోజకవర్గంలో ప్రచారం జోరుగానే కొనసాగిస్తునారు. పట్టణంలో వున్న వార్డ్ లు మరియు నియోజకవర్గంలో వున్న రూరల్ గ్రామాలలో పర్యటిస్తూ టీడీపీ,జనసేన అభిమానులు,కార్యకర్తలు కలుసుకుంటూ ప్రజలలో పార్టీ బలోపేతం చేసే దిశగా మరియు జరగబోయే ఎన్నికలులో నియోజకవర్గంలో గెలవాలని లక్ష్యంగా గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజా సంక్షేమం

- ఉమ్మడి ప్రభుత్వంలో మరిన్ని అమలు..
- కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ, ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజా సంక్షేమానికి ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన సూపర్‌సిక్స్ పథకాలు ప్రకటించిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం గొడ్డటిపాలెం గ్రామంలో కూటమి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో జనసేన గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని మరోసారి రెట్టింపు స్థాయిలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ మేనిఫెస్టోలు కలిపితే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువవుతాయన్నారు. వైసీపీకి మరోసారి అవకాశమిస్తే..మరో పదేళ్లు వెనుకబడినట్లేనని, తర్వాత మన ఇళ్లు, ఆస్తులకు కూడా మిగలవని, వారి ఇచ్చే తాయిలాలు, వారు చెప్పే కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని ప్రజలను కోరారు. ప్రజల హృదయాలను గెలుచుకోవాలని, మన ప్రాంతానికి మేలు చేద్దామన్న సదాశయంతో మీ ముందుకు వచ్చామని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, కరప మండల టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, బండారు మురళీ, కరెడ్ల



గోవిందు టీడీపీ, జనసేన నాయకులు చుండ్రు వెంకన్న రాయ చౌదరి, కోటగిరి మహేంద్ర బాబు, గంజా రాంబాబు, నక్కా రాజుబాబు, వాసంశెట్టి విష్ణుమూర్తి, చీపురుపల్లి జయేంద్రబాబు, రెడ్డి వీరవెంకట సత్యనారాయణ, మద్దూరి స్వామి, పంపన సత్య, వీరంరెడ్డి ముత్యాలరావు, చోడబత్తుల మణికంఠ, చోడబత్తుల శ్రీను, గోనా ఆంజనేయులు, రెడ్డిపల్లి నారాయణ రావు, తుమ్మలపల్లి మాచర్రావు, ముద్రగడ రమేష్, భోగిరెడ్డి కొండబాబు, గంగాధర్, శాఖ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు

### రూ.1.28 కోట్లతో కార్యాచరణ - కమిషనర్ జే.వెంకటరావు వెల్లడి

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంచినీటి ఎద్దడి రాకుండా తీసుకోవలసిన చర్యలపై పురపరిపాలన నాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో సమీక్షించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి, సీడీఎంఏ తోపాటు పలువురు ఉన్నతాధికారులు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం నీటి ఎద్దడి నివారణకు తీసుకోవలసిన చర్యలపై కమిషనర్ ఇక్కడి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 1.28 కోట్ల వ్యయంతో నీటి ఎద్దడి నివారణకు కార్యాచరణను రూపొందించామన్నారు. అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, అద్దె ప్రాతిపదికన జనరేటర్ల ఏర్పాటు, మోటార్ల మరమ్మతులు సహా సుమారు 20 పనులకు సంబంధించి ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. కాకినాడ ప్రజలకు నీటిని సరఫరా చేసే వేసవి జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు ఎంత ఉన్నాయి? సమృద్ధిగా ఉన్నాయా? లేదా? వంటి అంశాలను కమిషనర్ ఆరా తీశారు. అలాగే ప్రజల అవసరాల మేరకు ఆయా ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోను ప్రజలు మంచినీటి ఎద్దడి ఎదుర్కోకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, ఈఈ మాధవి , డిఈ సుబ్బారావు, ఏఈలు ఎం.రమేష్‌బాబు, సాంబశివరావు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిసివై పార్టీ అభ్యర్థి ప్రచారం



**విశ్వం వాయిస్ న్యూస్**

రామచంద్రపురం నియోజకవర్గంలో బిసివై పార్టీ అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్ గ్రామ పర్యటనలో భాగంగా కాపవరం, హసన్నబాధలో పర్యటించారు. ఈసందర్భంగా ప్రజలు యొక్క సమస్యలను తెలుసుకుంటూ,పార్టీ బలోపేతం చేసే విధంగా ప్రయత్నం చేస్తూ రాబోయే ఎన్నికలులో ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు.

## కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని కుటుంబ సభ్యులుగా ఆదరిస్తాం

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** వైఎస్సార్ సీపీలోకి కొత్తగా వచ్చిన వారిని కుటుంబ సభ్యులుగా ఆదరిస్తామని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం కరప మండలం కొరిపల్లె గ్రామం నుండి గ్రామ సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 30 మంది ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సమక్షంలో పార్టీలో చేరారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు నురుకుర్తి పవన్ కుమార్, డోకిచెర్ల ఉదయ్ భాస్కర్, నురుకుర్తి స్వామినాథ్, పంపన సతీష్ కుమార్, దెయ్యాల రాజ్యలక్ష్మి, గుత్తుల రామాంజనేయులు తదితరులు చేరడంతో వీరికి పార్టీ కండువాలు వేసిన కన్నబాబు వైఎస్సార్ సీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ సీఎం జగన్ పై నమ్మకంతో వైఎస్సార్ సీపీలోకి కొత్తగా చేరుతున్న వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, పార్టీ అధికారంలోకి మరోసారి వచ్చేలా క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని, తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, కరప జడ్పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు నాయకులు చింతా ఈశ్వరరావు, రొక్కాల గణేష్, పెంకే సత్తిబాబు, ఏసుబాబు పాల్గొన్నారు.

## కుక్కుటేశ్వరరావుకు మద్దతు తెల్పిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు...



**ఏలేశ్వరం. ప్రతిపాడు. మార్చి 22. విశ్వం వాయిస్ న్యూస్...**

ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కుక్కుటేశ్వర రావు 2024-2025వ సంవత్సరానికి జరగబోవు బార్ అసోసియేషన్ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పోటీ చేయాలనే నిర్ణయం శుభపరిణామం, అభినందనీయం, అనందించదగ్గ విషయమని, బార్ అసోసియేషన్లోని కొంతమంది సీనియర్ న్యాయవాదులు స్వయంగా ఇంటికి వెళ్లి ఆయనను అభినందించడం జరిగింది. ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో తోట వెంకటేశ్వర రావు,మరియు మళ్ల గంగాధర్రావులు అభినందనలు తెలిపారు. ఆయన ఎన్నికకు సభ్యులు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు చెలంకూరి రామకృష్ణ,చిట్టంశెట్టి పుల్లయ్య, బొంగులూరి మధుబాబు, జూనియర్ న్యాయవాదులు సింహాద్రి సూరిబాబు,పలివెల నాగేంద్ర రాజు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ ఎన్నికల నిబంధనలకు లోబడిచేయాలి

- తహసీల్దార్ రామకోటేశ్వరరావు

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** రేషన్ పంపిణీ ఎన్నికల నిబంధనలకు లోబడి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ వి.రామకోటేశ్వరరావు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎన్నికలకోడ్ అమలులో ఉన్నదని నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రం కరప తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికలకోడ్ అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, రేషన్ పంపిణీ పై ఆయన అవగాహన కల్పించారు. చౌకధరల దుకాణాలలో ఎండీయు వాహనాలపైన ముఖ్యమంత్రి. ప్రధానమంత్రి ఫోటోలు లేకుండా చూసుకోవాలన్నారు. సదరు ఫోటోలపై తెలుపు లేదా ఆకుపచ్చ స్టిక్కర్లతో కవర్ చేయాలన్నారు. రాజకీయ నాయకులతో కలిసిన, రాజకీయ ఎన్నికల ప్రచారాలలో రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు పాల్గొనకూడదన్నారు. రేషన్ పంపిణీలో ఇచ్చే నిత్యావసరవస్తువుల ప్యాకెట్లపై ఉండే సీఎం చిత్రంపైన స్టిక్కర్ అతికించి పంపిణీ చేయాలన్నారు. ఎండీయు వాహనాన్ని కేవలం రేషన్ డెలివరీకి మాత్రమే వినియోగించాలన్నారు. రేషన్ షాపుల గోడలపై పోస్టర్లుకానీ, రాజకీయ నాయకుల చిత్రాలుకానీ ఉంటే వెంటనే తొలగించాలని తహసీల్దార్ రామకోటేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కె. అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ పేపకాయలు మాచర్రావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం ఎంపి అభ్యర్థికి శుభాకాంక్షలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి హరీష్ బాలయోగి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, తెలుగుదేశం నాయకులు గంధం పల్లంరాజు, ఆశెట్టి అదిబాబు తదితరులు...

సినీ వాయిస్ CINEMA

# కల్కి హీరోయిన్ స్కిన్ షో..



తెలుగు సినిమా లోఫర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటానీ. అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచిన కూడా అదృష్టం బాగుండి హిందీ ఎంఎస్ ధోనీ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాలో నటనకు గాను మంచి మార్కులు పడటంతో పాటు కమర్షియల్ హిట్ దక్కించుకుంది.

ధోనీ సినిమా తర్వాత ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. బాలీవుడ్ లో స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా దిశా పటానీ నిలిచింది. అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ సోషల్ మీడియా లో రోజు రోజుకు ఫాలోయింగ్ లో స్టార్ డం తో దూసుకు పోతున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసింది. అయితే ఈసారి కాస్త విభిన్నమైన మేకోవర్ ను ట్రై చేసింది. అంతే కాకుండా డిఫరెంట్ ఔట్ ఫిట్ తో చూపు తిప్పుకోనివ్వనంత అందంగా కనిపిస్తోంది.

అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న ఈ అమ్మడు ఈసారి అంతకు మించి అన్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగు లో కల్కి సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా బాలీవుడ్ లో ఫుల్ బిజీగా ఉన్న ఈ అమ్మడు చాలా కాలం తర్వాత తెలుగు లో సినిమా చేయడంతో ఆమె సౌత్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కల్కి హిట్ అయితే మరిన్ని సౌత్ సినిమాలో దిశ నటించే అవకాశాలు ఉన్నాయి.

# షాక్ కావద్దు.. ఈ పాప దేవుడు బాటనటే..



దేవుడు మూవీలో బాలనటిగా ఎంట్రీ ఇచ్చిన నిత్యాశెట్టి ఇప్పుడు పెద్దదైంది%ౌా%. హీరోయిన్ అవ్వాలని తెగ తాపత్రయం పడుతున్నది. దీంతో ఫోటో షఉట్ లకు తెరలేపింది.. సొగ సైన ఔట్ ఫిట్ లో అమ్మడు ఒదిగిన వైనం కవ్వించేస్తుంది. చుట్టూ గ్రీనరీ మధ్యలో నిత్య అమ్మడు ముస్తాబైన విధానం ప్రతీది ఆకట్టుకుంటుంది.

%ప్రస్తుతం ఈ ఫోటో షఉట్ నెట్టింట వైరల్ అవుతుంది. నిత్యాశెట్టి ఫోటో చూసి ఏ నార్త్ బ్యూటీనో అనుకుని అంతా కన్ ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె తెలుగు పిల్లే అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఇంతకీ నిత్యాశెట్టి ఎవరో ఇప్పటికైనా గుర్తు పట్టారా? ఆమె ఎవరో కాదు కోడిరామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన దేవుళ్ళు సినిమా లోని చైల్డ్ ఆర్టిస్ట్. అందులో మాస్టర్ నందన్- బేబీ నిత్య ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. ఆ నిత్యనే ఇప్పుడు పెద్దదైంది? నేను హీరోయిన్ కి ఏం తక్కువ కాదంటూ నువ్వు తోపు రా.. పిట్టా కథ ..వాంటెడ్.. పండుగాడు లాంటి సినిమాల్లో నటించింది ఈ చిన్నది. ఇప్పుడు హీరోయిన్ రేస్ లోకి దూసుకొచ్చేందుకు కాస్త గ్లామర్ డోస్ పెంచేస్తున్నది..

క్రీడా వాయిస్

# ఘనంగా ఐపీఎల్ 2024 ప్రారంభం.. ఏ మ్యాచ్ ఎప్పుడంటే.. షెడ్యూల్ ఇదే..!




క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చేసింది. ఐపీఎల్ 2024 ఘనంగా ప్రారంభమైంది. ఇవాళ చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నైసూపర్ కింగ్స్ జట్టు.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొట్టనుంది. రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ధోనీ, కోహ్లీ కెప్టెన్లుగా కాకుండా.. సాధారణ ఆటగాళ్లుగా బరిలోకి దిగుతున్నారు. చెన్నై కెప్టెన్సీ నుంచి ధోనీ తప్పుకొని.. ఆ పగ్గాలను యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడు. ఇక బెంగళూరు జట్టుకు ఫాప్ డుప్లెసిస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.

**ఐపీఎల్ షెడ్యూల్:**

మార్చి 22 : చెన్నై వర్సెస్ బెంగళూరు – చెన్నై
మార్చి 23 : పంజాబ్ వర్సెస్ ఢిల్లీ – మొహాలీ
మార్చి 23: కోల్‌కతా వర్సెస్ హైదరాబాద్ – కోల్‌కతా
మార్చి 24 : రాజస్తాన్ వర్సెస్ లక్నో – జైపూర్
మార్చి 24 : గుజరాత్ వర్సెస్ ముంబై – అహ్మదాబాద్
మార్చి 25 : బెంగళూరు వర్సెస్ పంజాబ్ – బెంగళూరు
మార్చి 26 : చెన్నై వర్సెస్ గుజరాత్ – చెన్నై
మార్చి 27 : హైదరాబాద్ వర్సెస్ ముంబై – హైదరాబాద్
మార్చి 28 : రాజస్తాన్ వర్సెస్ ఢిల్లీ – జైపూర్
మార్చి 29 : బెంగళూరు వర్సెస్ కోల్‌కతా – బెంగళూరు
మార్చి 30 : లక్నో వర్సెస్ పంజాబ్ – లక్నో
మార్చి 31: గుజరాత్ వర్సెస్ హైదరాబాద్ – అహ్మదాబాద్
మార్చి 31 : ఢిల్లీ వర్సెస్ చెన్నై – వైజాగ్
ఏప్రిల్ 01 : ముంబై వర్సెస్ రాజస్తాన్ – ముంబై
ఏప్రిల్ 02 : బెంగళూరు వర్సెస్ లక్నో – బెంగళూరు
ఏప్రిల్ 03 : ఢిల్లీ వర్సెస్ కోల్‌కతా – వైజాగ్
ఏప్రిల్ 04 : గుజరాత్ వర్సెస్ పంజాబ్ – అహ్మదాబాద్
ఏప్రిల్ 05 : హైదరాబాద్ వర్సెస్ చెన్నై – హైదరాబాద్
ఏప్రిల్ 06 : రాజస్తాన్ వర్సెస్ బెంగళూరు – జైపూర్
ఏప్రిల్ 07 : ముంబై వర్సెస్ ఢిల్లీ – ముంబై
ఏప్రిల్ 07 : లక్నో వర్సెస్ గుజరాత్ – లక్నో

ఈ షెడ్యూల్‌లో హైదరాబాద్‌కు రెండు మ్యాచ్‌లు కేటాయించారు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ తొలి రెండు మ్యాచ్‌లను తమ సొంత గ్రౌండ్ (అరుణ్ జైట్లీ స్టేడియం)లో కాకుండా వైజాగ్‌లో ఆడనున్నారు. మార్చి 23 నుంచి ఆ జట్టు.. ఐపీఎల్ – 17 ట్రోఫీ వేటను మొదలుపెట్టనుంది. తొలి మ్యాచ్‌లో క్యాపిటల్స్.. పంజాబ్‌తో మొహాలీ వేదికగా మ్యాచ్ ఆడనుంది. కానీ ఆ జట్టుకు హోంగ్రౌండ్ మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విశాఖపట్నమే కావడం గమనార్హం. ఢిల్లీ జట్టు వైజాగ్‌లో.. చెన్నై, కోల్‌కతాతో మ్యాచ్‌లు ఆడనుంది. ఇది పూర్తి స్థాయి షెడ్యూల్ కాదు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 7 వరకు మాత్రమే ఐపీఎల్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. ఆ తేదీలకు అనుగుణంగా ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తారు.

## అట్టహాసంగా ప్రారంభమైన

# ఐపీఎల్-2024 సీజన్

**నేటి నుంచి ఐపీఎల్ 17వ సీజన్**
**చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఓపెనింగ్ సెర్మనీ**
**డ్యాన్స్ తో అలరించిన అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్**
**హిట్ గీతాలతో ఉర్రూతలూగించిన ఏఆర్ రెహ్మాన్, ప్రముఖ సింగర్లు**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కొత్త సీజన్ ఘనంగా ప్రారంభమైంది. చెన్నైలోని చిదంబరం స్టేడియంలో నిర్వహించిన ఓపెనింగ్ సెర్మనీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళ్ళు జిగేల్మనిపించే లైటింగ్, లేజర్ షోలు, బాణసంచా విన్యాసాలు ప్రదర్శించారు. బాలీవుడ్ హీరోలు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ పలు హిట్ సాంగ్స్ కు హుషారుగా డ్యాన్స్ చేయగా, ఏఆర్ రెహమాన్, సోను నిగమ్, శ్వేతామోహన్ తదితరులు తమ గానమాధుర్యంతో ఉర్రూతలూగించారు. వందేమాతరం గీతం ఒరిజినల్ వెర్షన్ ను సోను నిగమ్ ఆలపించగా, తాను స్వరపరిచిన ఆల్బమ్ వెర్షన్ ను ఏఆర్ రెహమాన్ ఆలపించారు. అంతకుముందు, ఏఆర్ రెహమాన్ ఎంట్రీతో చిదంబరం స్టేడియం మార్మోగిపోయింది. రెహమాన్, ఇతర గాయకులు పలు హిట్ గీతాలతో కార్యక్రమాన్ని మరింతగా రక్తి కట్టించారు. ఢిల్లీ-6, యువ, ఛయ్య ఛయ్య, జయహో వంటి గీతాలతో రెహ్మాన్ మేనియా స్టేడియంలో ఆవిష్కృతమైంది. కాగా, ఐపీఎల్ 17వ సీజన్ తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతున్నాయి. కొద్ది సేపట్లో మ్యాచ్ ప్రారంభం కానుంది.

## అభిమానులకు షాకిచ్చిన ధోనీ..

# సీఎస్కే కెప్టెన్సీకి గుడ్ బై

ఐపీఎల్ టోర్నీ ప్రారంభం నుంచి చెన్నై సూపర్ కింగ్స్ కు కెప్టెన్ గా ఉన్న మహేంద్ర సింగ్ ధోనీ తాజా టోర్నీలో ఆ బాధ్యతల నుంచి వైదొలిగాడు. ఈ మేరకు చెన్నై సూపర్ కింగ్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త కెప్టెన్ గా యంగ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ కు బాధ్యతను అప్పగించారు. ఇప్పటి వరకు 12 సీజన్లు ఐపీఎల్ టోర్నీలు జరుగగా, అందులో ఐదు సార్లు ధోనీ నాయకత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచింది. అలాగే ఈ టోర్నీలో 10సార్లు ఫైనల్స్ కు చేరిన ఏకైక జట్టు కూడా ఇదే.








VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com